# 10 వ తరగతి
# తెలుగు ద్వితీయ/తృతీయభాష (22)

## కృత్యపత్రికను (Activity sheet) తయారుచేయు ఉపాధ్యాయులకు/paper-settersకు సూచనలు:

(1) కృత్యపత్రికను 80 గరిష్ట మార్కులకు తయారుచేయవలెను.

(2) ఇందులో పరిచిత గద్యభాగమునకు 16 మార్కులు, అపరిచిత గద్యభాగమునకు 4 మార్కులు, పద్యభాగమునకు 16 మార్కులు, ఉపవాచకమునకు 4 మార్కులు, వ్యాకరణమునకు 10 మార్కులు, లేఖన కౌశల్యమునకు 30 మార్కులు కేటాయించబడినవి.

### పరిచిత గద్యభాగము (Prose)

(3) ఇందు రెండు గద్యములను పాఠ్యపుస్తకము నుండి ఇవ్వవలెను. ఒక్కొక్క గద్యము 100 – 120 పదములు కలిగి యుండవలెను. ఒక్కొక్క గద్యమునకు 8 మార్కుల చొప్పున రెండింటికి 16 మార్కులు ఉండును.

(4) గద్యమునకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును (అ) ఇవ్వవలెను. ఇది నాలుగు అంశములతో కూడి యుండవలెను. వీటిలో ఇవ్వవలసిన కృత్యములు క్రింది విధముగా నుండును.

(A) ఎవరు ఎవరితో పలికిరి.

(B) తప్పొప్పులను గుర్తించి రాయుట.

(C) ఖాళీలను పూరించుట.

(D) కుండలీకరణములలో ఇచ్చిన పదముల సహాయంతో ఖాళీలను పూరించుట.

(E) వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయుట.

(F) సరైన సమాధానమును గుర్తించి రాయుట.

(G) అల్లిక (Web) ఆధారంగా అంశములను వివరించుట.

(H) జతపరచుట

(I) అసంపూర్తి వాక్యాలను పూరించి రాయడం.

(5) గద్యము క్రింద (ఇ) అను ఒక కృత్యము వచ్చును. ఇందులో పైన ఇవ్వబడిన (అ)లోని కృత్యము కాకుండా A నుండి I వరకు ఇవ్వబడిన ఇతర కృత్యములు ఇవ్వవచ్చును.

(6) (ఉ) వ్యాకరణ కృత్యము/శబ్దసంపత్తి కృత్యమును 2 మార్కులకు ఇవ్వవచ్చును. వ్యాకరణ కృత్యము నిచ్చిన రెండు అంశములను అడగవలెను. శబ్దసంపత్తి కృత్యము నిచ్చిన 4 అంశములను అడగవలెను. వీటిలో ఇవ్వవలసినవి:

(A) గుర్తింపబడిన పదములు ఏ వాక్యాంగములకు చెందినవో రాయుట.

(B) గుర్తింపబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయుట.

(C) గుర్తింపబడిన పదములు ఏ వాచకములకు చెందినవో రాయుట.

(D) ఇచ్చిన పదములను/జాతీయములను సొంత వాక్యములలో ప్రయోగించి రాయుట.

(E) వ్యతిరేకార్థకములు రాయుట.

(F) సమానార్థకములను రాయుట.

(7) స్వీయవ్యక్తీకరణ : గద్యము ఆధారముగా ఇవ్వబడు స్వీయవ్యక్తీకరణ (ఋ) కృత్యమును విద్యార్థులు తమ సొంతమాటలలో 8-10 వాక్యములలో రాయవలెను. దీనికి 2 మార్కులుండును.

## అపరిచిత గద్యభాగము

(8) ఇందు ఒక అపరిచిత గద్యభాగము ఇవ్వవలెను. ఈ గద్యమునందు 50 నుండి 60 పదములు ఉండవలెను. ఇది 4 మార్కులకు కేటాయించబడును. అపరిచిత గద్యమునకు ముందు ఒక కృత్యమును ఇవ్వవలెను. ఆకృత్యము 4 (అ) లో ఇవ్వబడిన A నుండి I వరకు గల అంశాలలో ఏదేని ఒక దానిని 2 మార్కులకు ఇవ్వవచ్చును.

(9) అపరిచిత గద్యము తరువాత 2 మార్కులకు స్వీయవ్యక్తీకరణగా అడిగిన విషయాన్ని విద్యార్థులు తమ సొంత మాటలలో 6 నుండి 8 వాక్యాలలో రాయవలెను.

## పద్యభాగము (Poetry)

(10) ఇందులో రెండు పద్య ఖండికలను చదువబడిన పద్యభాగమునుండే ఇవ్వవలెను. ఒక్కొక్క పద్య ఖండికయందు 2 లేదా 3 పద్యములను ఇవ్వవచ్చును. ఒక్కొక్క పద్య ఖండికకు 8 మార్కుల చొప్పన రెండింటికి 16 మార్కులు ఉండును.

(11) పద్యములకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును (అ) ఇవ్వవలెను. ఇది రెండు అంశములతో కూడి యుండవలెను. పరిచిత గద్యభాగములో 4వ అంశము (point)లో వచ్చిన A నుండి I వరకు గల అంశాలలో ఏదేని ఒక దానిని అడగవచ్చును.

(12) పద్యముల తరువాత ఒక కృత్యము (ఇ) వచ్చును. A నుండి I వరకు ఇచ్చిన కృత్యములలో (అ)లో ఇచ్చిన కృత్యము కాకుండా వేరే కృత్యమును ఇవ్వవచ్చును.

(13) (ఉ) కృత్యముగా ఏదేని ఒక శబ్దసంపత్తి కృత్యమును రెండు మార్కులకు ఇవ్వవలెను. ఇది 2 అంశాలు మాత్రమే కలిగి యుండవలెను. వీటిలో ఇవ్వవలసిన కృత్యములు:

(A) వ్యతిరేకార్థకములు,

(B) సమానార్థకములు

(C) పదములు/జాతీయముల నిచ్చి సొంతవాక్యాలు రాయమనడం.

(D) ప్రకృతివికృతులు.

(14) కృత్యము (ఋ) పద్యభాగము ఆధారంగా (అనగా సందేశము/భావార్థము/కావ్యసౌందర్యము/రసాస్వాదన) అడిగిన విషయాన్ని విద్యార్థి 8-10 వాక్యములలో సొంత మాటలలో రాయవలెను. ఇది 2 మార్కులకు కేటాయించబడినది.

## ఉపవాచకం (Rapid Reader)

(15) ఏదైనా ఒక గద్యమును ఉపవాచకము నందలి పాఠముల నుండి తీసికొనవచ్చును. ఇందు 80 నుండి 120 పదములు కలిగియుండవలెను. దీనికి 4 మార్కులు కేటాయించబడినవి.

(16) ఉపవాచకం నందలి గద్యమునకు ముందు ఒక కృత్యమును ఇవ్వవలెను. ఇది 4 అంశములలో ఉండవలెను. వీటిలో ఇవ్వవలసిన కృత్యములు పైన పేర్కొనబడిన 4 లో A నుండి I లోని ఏదేని ఒక కృత్యమును ఇవ్వవచ్చును.

(17) గద్యము తరువాత స్వీయవ్యక్తీకరణగా అడిగిన విషయాన్ని విద్యార్థులు 6-8 వాక్యాలలో తమ సొంత మాటలలో రాయవలెను. దీనికి 2 మార్కులు కేటాయించబడినవి.

గమనిక :

I, II, III విభాగములలో దేనికది వేరుగా కృత్యములు రావలెను. వచ్చిన కృత్యములు పునరావృతం కాకుండా చూడవలెను.

## వ్యాకరణము (Grammar)

(18) వ్యాకరణమునకు మొత్తము 10 మార్కులు కేటాయించబడినవి. పాఠ్యపుస్తకమునందలి పద్య గద్యముల నుండి వ్యాకరణాంశములు అడుగవలెను. ఇందు 5 రకముల కృత్యములుండును. ఒక్కొక్క కృత్యమునకు 2 మార్కులు. అవి క్రింది విధంగా నుండును.

(A) ఏవేని రెండు వాక్యరకములను గుర్తించి రాయడం.

(B) ఏవేని రెండు భాషాభాగములను గుర్తించి రాయడం.

(C) ఏవేని రెండు కాలములను గుర్తించి రాయడం.

(D) ఏవేని రెండు పదములను విడదీసి, సంధి పేరు రాయడం.

(E) ఏవేని రెండు పదములకు విగ్రహ వాక్యము రాసి, సమాసనామం పేర్కొనడం.

## లేఖన నైపుణ్యము (Writing Skill)

లేఖన నైపుణ్యమునకు 30 మార్కులు కేటాయించబడును. ఇందులో 6 కృత్యములుండును. ఒక్కొక్క కృత్యమునకు 5 మార్కులు.

(19) అనధికార (లేదా) అధికార లేఖను 80-100 పదములు వరకు రాయవలెను. (Informal/Formal Letters)

(20) ఇవ్వబడిన అంశముల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పవలయును (80-100 పదములు) (Story wring based on points)

(21) ఇవ్వబడిన అపరిచిత గద్యమును చదివి, 5 ప్రశ్నలు తయారుచేయవలెను. ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మార్కు. లేఖన నైపుణ్యములోని పై మూడు కృత్యములు ప్రశ్న 5 క్రింద వచ్చును.

కింద పేర్కొనబడిన 5 కృత్యములను ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పవలయును కాని SSC Board paper నందు మూడు కృత్యములను మాత్రమే ఇవ్వవలయును. అవి.

(22) ఇవ్వబడిన అంశముల ఆధారముగా 80-100 పదముల నివేదిక రాయుట. (Report wirting based on points)

(23) ఇచ్చిన రెండు సామెతలలో ఒక దానిని 80-100 పదములలో వివరించుట. (Explanation of proberb)

(24) ఇచ్చిన అంశాల ఆధారంగా 80-100 పదముల ఉపన్యాసము రాయుట. (Speech based on points)

(25) ఇచ్చిన అంశాల ఆధారంగా 80-100 పదముల వ్యాసము రాయుట. (Essay writing based on points)

(26) సంక్షిప్తీకరణము : ఇచ్చిన గద్యమును చదివి గద్య సారాంశమును మూడవవంతునకు కుదించి రాయుట. (Precis-writing)

# 10వ తరగతి తెలుగు ప్రథమ భాష/ద్వితీయ-తృతీయ భాష/సంయుక్త భాష కృత్యపత్రిక మరియు నమూనా ఉత్తరపత్రికను తయారు చేయు ఉపాధ్యాయులు/paper-setters కింది జాగ్రత్తలను పాటించవలెను:

(1) కృత్యపత్రిక స్వరూపము (Format of Activitysheet)ను చూడవలెను.
(2) కృత్యపత్రికకు అవసరమైన బ్లూప్రింట్ తయారుచేసికొనవలెను.
(3) పాఠ్యపుస్తకము మరియు ఉపాధ్యాయ 'కరదీపిక'లను పరిశీలించవలెను.
(4) కృత్యపత్రిక స్వరూపమును వేర్వేరు కోణాల్లో సంశ్లేషించవలయును.
(5) గద్యము/పద్యములను బాగా చదివి, అందులో వచ్చు సరియైన కృత్యములనివ్వవలయును.
(6) కృత్యపత్రికకు అవసరమైన చిత్తుకాగితపు పనిని (Rough work) తయారు చేసికొనవలెను.
(7) కృత్యములను గైడ్ల నుంచి ఇవ్వరాదు.
(8) గద్య/పద్యభాగములు పాఠ్యపుస్తకం నుంచే ఇవ్వవలయును. అవి పూర్తి ఉద్దేశ్యం కలిగి ఉండవలెను.
(9) గద్య/పద్యభాగములు విద్యార్థి చదువుటకు అనుకూలంగా తగినంతగానే వుండవలెను.
(10) అపరిచిత గద్యములకు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యమునకు సంబంధించిన పుస్తకములు మొదలగు వాటిని ఆధారంగా తీసుకొనవలయును.
(11) గద్యము/పద్యములు లింగ, జాతి, మత, భాషాభేదములను ఉద్దేశించినట్లుగా వుండరాదు.
(12) గద్యము/పద్యములు ఏ రాజకీయ పార్టీకి సంబంధించనవై వుండరాదు.
(13) పద్య/గద్యములు 10 జాతీయ లక్ష్యములలో ఏదైనా ఒక విలువను కలిగి యుండవలెను.
(14) కృత్యపత్రికను తయారుచేయునపుడు విద్యార్థి అనుభవమును కూడా దృష్టిలో ఉంచుకొనవలెను.
(15) కృత్యము సరియైన పదములను కలిగి యుండి, సాధ్యమైనంత వరకు జవాబులో వచ్చు పదములను గ్రహించరాదు.
(16) వ్యాకరణమునందు అక్షరములు/పదములు తప్పులు లేకుండా వుండునట్లు సరిచూచుకొనవలెను.
(17) ఒకే క్రియ పునరావృతం కాకుండా జాగ్రత్త వహించవలెను.
(18) వ్యాకరణ చిహ్నములను సరిగా అవసరమైనచోట్ల ఉపయోగించవలెను.
(19) ఇచ్చిన కృత్యము వలన విద్యార్థికి కలుగు శ్రమను పసిగట్టుట.
(20) సంక్షిప్త పదాలను (Abbreviations) వాడరాదు.
(21) మార్కులను నిర్ణయించుట మరియు విభజించుట.
(22) విద్యార్థి కృత్యపత్రికను రాయుటకు అవసరమైన సమయమును కేటాయించుట.
(23) కృత్యము ఇచ్చేముందు విద్యార్థి దానికి రాయు జవాబును గూర్చి ఆలోచించుట.
(24) ఇచ్చిన కృత్యములు వేరే వాటిని పోలియున్నవా? లేవా? సరిచూచుట.
(25) వ్యాకరణంలో కృత్యములు పునరావృతం కాకుండా చూచుట.
(26) కృత్యములకు వాటి జవాబులు సరిగా యున్నవా? లేవా? సరి చూచుట.
(27) మొత్తము మార్కులను సరిచూచుట.
(28) ఉత్తర పత్రికయందు పూర్తి జవాబులను ఇయ్యరాదు.
(29) కృత్యములకు జవాబులను సరియైన క్రమంలో రాయవలెను.
(30) స్వీయస్పందన/స్వీయవ్యక్తీకరణలో సరియైన జవాబును పద్య/గద్యములందు ఇయ్యరాదు.
(31) కృత్యములు పద్య/గద్యమునందలి జవాబులను కాకుండా వేరే ఏవైనా జవాబులను కల్గియున్నవా? పరిశీలించవలయును.
(32) కృత్యపత్రిక కృత్యములకు అనుకూలంగా ప్రత్యేకతను కలిగి యుండునట్లు చూడవలెను.